janodaya

# జనోదయం

RNI No - APTEL/2022/81596

కరీంనగర్ శుక్రవారం 23.01.2026 సంపుటి : 03 సంచిక : 52 పేజీలు : 08 వెల: రూ.5

తెలుగు దినపత్రిక

Karimnagar Friday 23.01.2026 Volume: 03 Issue 52 Pages 08 Cost 5/

## చలో మేడారం



5

### మీడియాకు పోలీసుల బ్రీఫింగ్‌పై నియంత్రణ అవసరం

దీనిపై నిర్దిష్ట విధానాలు రూపొందించాలి

అన్ని రాష్ట్రాలకు సుప్రీం కోర్టు ఆదేశం



7

# విచారణకు రండి

## కేటీఆర్‌కు సిట్ పిలుపు

- నిన్న హరీశ్,నేడు కేటీఆర్..రేపు కేసీఆర్?
- ఫోన్ ట్యాపింగ్ కేసులో రేవంత్ దూకుడు





కేటీఆర్‌కు సిట్ నోటీసులు..ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ

నేటి ఉదయం 11 గంటలకు రావాలని సిట్ నోటీసు

మీ పాత్రపై దర్యాప్తు జరపాల్సి ఉందని వెల్లడి

హాజరుకాకపోతే చట్టప్రకారం చర్యలని స్పష్టం

7

కేసీఆర్‌తో కేటీఆర్ భేటీ!

విచారణకు హాజరుకానున్న కేటీఆర్

ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)కు సిట్ నోటీసు జారీ చేసింది. నేటి (శుక్రవారం) ఉదయం 11 గంటలకు దర్యాప్తు అధికారి అయిన జూబ్లీ హిల్స్ ఏసీపీ వెంకటగిరి ముందు హాజరు కావాలని అందులో పేర్కొన్నారు.

**విచారణకు హాజరుకానున్న కేటీఆర్**

నేటి ఉదయం 9గంటలకు తెలంగాణ భవన్‌కు చేరుకోనున్నారు. అక్కడ పార్టీ శ్రేణులు, ముఖ్యనే తలతో ఆయన సమావేశమై.. ఆ తర్వాత నేరుగా విచారణకు వెళ్లనున్నారు.

## సింగరేణిపై నేడు చెప్తా

పూర్తి సమాచారం ప్రజల ముందు పెడ్తా

సంస్థ ఆస్తి వీసమెత్తు కూడా పోనివ్వను

కొద్దిమంది కట్టుకథలు అల్లి రాశారు : భట్టి



7

## మున్సి పోల్స్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

**హైదరాబాద్, జనవరి 22:** రాష్ట్రంలో 166 మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లకు త్వరలో జరుగనున్న ఎన్నికల కోసం కలెక్టర్లు పకడ్బందీ ఏర్పాట్లుచేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని ఆదేశించారు. హైదరాబాద్‌లోని తన కార్యాలయం నుంచి గురువారం ఉమ్మడి నల్లగొండ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలోని ఎనిమిది జిల్లాల కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్‌నిర్వహించారు. ఎన్నికల కోసం ముందస్తు ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. టీ-పోల్ సాఫ్ట్‌వేర్‌ద్వారా పోలింగ్‌స్టేషన్ల వారీగా ఓటర్ల జాబితాను మ్యాప్ చేయడం పై దిశానిర్దేశం చేశారు. బ్యాలెట్ బాక్సుల నిల్వ, అవసరమైన పోలింగ్ సిబ్బంది లభ్యతను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలు, ఓట్ల లెకింపు కేంద్రాల్లో వెబ్ కెమెరాల ఏర్పాటుపై అధికారులతో ప్రత్యేకంగా చర్చించారు.



## నైనీ టెండర్లపై అధ్యయనానికి సాంకేతిక కమిటీ

**టెండర్ రద్దుకు కారణాలు, సింగరేణి నిబంధనలపై విశ్లేషణ మూడు రోజుల్లో నివేదికకు కేంద్రం ఆదేశం**

**న్యూఢిల్లీ, జనవరి 22:** ఒడిశాలోని నైనీ బొగ్గు గని టెండర్ల వ్యవహారంలో అవకతవకల ఆరోపణల నేపథ్యంలో అధ్యయనం చేసేందుకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఇద్దరు అధికారులతో సాంకేతిక కమిటీ వేసింది. టెండర్ నోటిఫికేషన్ రద్దుకు గల కారణాలు.. సింగరేణి విధించిన టెండర్ నిబంధనలను విశ్లేషించి మూడు రోజుల్లో నివేదికను సమర్పించాలని ఈ కమిటీని ఆదేశించింది. ఈ మేరకు బొగ్గు మంత్రిత్వశాఖ కార్యదర్శి ప్రదీప్‌రాజ్ నయన్ ఉత్తర్వులు జారీ చేశారు. నైనీ టెండర్ నోటిఫికేషన్ రద్దు వెనక గల కారణాలను క్షుణ్ణంగా పరిశీలించాలంటూ కేంద్ర బొగ్గు గనుల మంత్రి కిషన్‌రెడ్డి ఇచ్చిన ఆదేశాలతో ఆయన చర్యలు చేపట్టారు.

# మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



**జనోదయ, గోదావరిఖని, జనవరి 22:**

సింగరేణి ఏరియా హాస్పటల్‌లో ఏర్పాటు చేస్తున్న క్యాథ్ ల్యాబ్ సెంటర్ పనులను గురువారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సింగరేణి జీఎం లలిత్ కుమార్ తో కలిసి పరిశీలించారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకుని, నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... క్యాథ్ ల్యాబ్ ప్రారంభమైతే రామగుండం పరిసర ప్రాంతాల ప్రజలు గుండె సంబంధిత చికిత్సల కోసం కరీంనగర్, హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే మెరుగైన వైద్యం పొందవచ్చని తెలిపారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ రాకపోకలకు సౌలభ్యంగా ఉండేలా హాస్పటల్‌కు రెండు ప్రవేశ మార్గాలు ఉండాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న

# ట్రాక్టర్ల పట్టివేత



**జనోదయ,22 జనవరి,సంగెం:**

కక్కిరాలపల్లి నుండి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే.. సంగెం ఎస్సై వంశీకృష్ణ, సిబ్బంది రాజు, కిషోర్, కమ్రుద్దీన్,గస్తీ నిర్వహిస్తు సంగెం వైపు వస్తున్నా ఇసుక ట్రాక్టర్లను పట్టుకొన్నారు. ట్రాక్టర్లతో పాటు డ్రైవర్లను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్టు ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.

# సింగరేణిని బ్రష్టు పట్టిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**- సింగరేణిలో యూనియన్‌లను డమ్మీ చేశారు**

**- రాజకీయ జోక్యంతో సంస్థను దివాలా తీసే విధంగా తయారు చేశారు**

**- ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మెను సింగరేణిలో జయప్రదం చేయండి**

**- కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటాలు తప్పవు**

**- గుర్తింపు సంఘం ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య**




**జనోదయ, గోదావరిఖని, జనవరి 22:**

సింగరేణి సంస్థను తమ జేబు సంస్థగా వాడుకుంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బ్రష్టు పట్టిస్తున్నాయని, సింగరేణిని గాడిన పెట్టేందుకు కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. గురువారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియాలోని జిడికె 2వ ఇంక్లైన్ లో జరిగిన గేట్ మీటింగ్ లో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణి సంస్థ 2014కు ముందు బాగానే ఉందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిలో రాజకీయ జోక్యం వల్ల యూనియన్‌లను డమ్మీ చేసి సర్పంచ్ దగ్గర నుంచి మంత్రుల వరకు పైరవీలు చేసుకొనేందుకు స్వేచ్ఛ ఇవ్వడం ద్వారా సంస్థకు రావాల్సిన 26 వేల కోట్ల రూపాయల బకాయిలను చెల్లించకుండా నిర్వీర్యం చేశారని ఆయన ఆరోపించారు. కాంగ్రేసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా సింగరేణి బకాయిలు ఇంకా పెరిగి నేడు అవి 48 వేల కోట్లకు చేరాయని ఆయన పేర్కొన్నారు. సింగరేణిలో కొత్త గనులు రావాలన్న, వచ్చిన వాటిని తవ్వాలన్న డబ్బు అవసరం అని, బకాయిలు సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకుండా కొత్త గనులు ఎట్లా తవ్వతారని ఆయన ప్రశ్నించారు. సింగరేణిలో గత ప్రభుత్వం చేయి పెడితే ఈ ప్రభుత్వం కాలు పెట్టి సింగరేణి సొమ్మును దుబారా చేస్తూ సంస్థకు, కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆయన అన్నారు. సంస్థ సి అండ్ ఎండి రాష్ట్ర ప్రభుత్వం చెప్పు చేతల్లో ఉండడం వల్ల నేడు సింగరేణి పరిస్థితి అధ్వాన్నంగా తయారైందని ఆయన పేర్కొన్నారు. సింగరేణిలో బొగ్గు టెండర్ ప్రక్రియలో మంత్రుల మధ్య పోటీ వల్ల రాష్ట్రంలో రచ్చ జరిగిందని, వాటిని రద్దు చేసి పారదర్శకంగా టెండర్ ప్రక్రియ నిర్వహించి నైని బొగ్గు బ్లాక్ ను నడిపించాలని, సింగరేణిలో ఇంతా జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం మరియు తెలంగాణకు చెందిన మంత్రి పట్టించుకోకుండా సంస్థ ను బ్రష్టు పట్టిస్తున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చిందని, వీటి అమలు కోసం నోటిఫికేషన్ విడుదల చేసిందని, దేశ వ్యాప్తంగా ఏప్రిల్ ఒకటి నుంచి నాలుగు లేబర్ కోడ్ లు అమలు అవుతాయని, దీని వల్ల బొగ్గు పరిశ్రమలో గతంలో జీతాలు పెంచాలంటే వేజ్ బోర్డు ఒప్పందాలు జరిగాయని ఇక నుంచి లేబర్ కమిషన్ వేసి జీతాలు ఎంత పెంచాలో నిర్ణయిస్తారని ఆయన పేర్కొన్నారు.లేబర్ కోడ్‌ల వల్ల కార్మిక వర్గంకు నష్టం జరిగే అవకాశం ఉన్నందున ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మెకు కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని, సింగరేణిలో కూడా సమ్మె చేయాలని ఆయన కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను లు మాట్లాడగా, నాయకులు ఎస్ వెంకట్ రెడ్డి, సిర్ర మల్లికార్జున్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న,అజీంపాషా,పర్లపెల్లి రామస్వామి, ఎరవెల్లి రాజయ్య, గొడిశల నరేశ్ పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190



# మేడారానికి హెలికాప్టర్ సేవలు

**గతంలో కాలిబాట,**
**ఎడ్ల బండి, బస్సులలో**
**జాతరకు**
**ఇప్పుడు హెలికాప్టర్‌లో**
**మహా జాతరకు ప్రయాణం**
**హెలికాప్టర్ సేవలను**
**ప్రారంభించిన మంత్రి సీతక్క**

**జనోదయ, ములుగు, జనవరి 22:**
మేడారంలోని సమ్మక్క సారలమ్మలను దర్శనం చేసుకోవడానికి వచ్చే భక్తులు హెలికాప్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గతంలో కాలినడక నుండి బస్సులు, కార్ల మీద వచ్చిన భక్తులు నేడు ఎడ్ల బండ్లను వదిలి హెలికాప్టర్‌పై రావడానికి సిద్ధమవుతున్నారని మంత్రి తెలిపారు. గురువారం తంబి సంస్థవారు హెలికాప్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొని ప్రారంభించారు.

**సత్వర దర్శనం కోసం హెలికాప్టర్...**
అమ్మవార్లను సత్వరమే దర్శనం చేసుకోవడానికి, సమయం వృధా కాకుండా హెలికాప్టర్ సేవలను రాష్ట్ర పర్యాటక శాఖ చేపట్టిందని, హనుమకొండ జిల్లా కేంద్రం నుండి మేడారం వరకు తిరిగి మేడారం నుండి హనుమకొండకు వెళ్లేందుకు అతి తక్కువ ధరలలో ఒక్కొక్కరికి 31 వేల రూపాయల టికెట్ నిర్ణయించిందని మంత్రి వివరించారు. అంతేకాకుండా మేడారం పరిసర ప్రాంతాల్లో హెలికాప్టర్ ద్వారా పర్యటించడానికి 4 వేల 8 వందల రూపాయల టికెట్ ను ఖరారు చేశారని తెలిపారు. 22వ తేదీ నుండి ఈ నెల 31 వరకు సేవలు కొనసాగుతాయని తెలిపారు.

**బుకింగ్ కోసం...ఫోన్:**
**9676320139,**
**8530004309,**
**7660939509.**
**సంప్రదించాలన్నారు.**




**అర్హులందరికీ**
**ఇందిరమ్మ ఇండ్లు... మంత్రి**
ములుగు జిల్లాలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసే బాధ్యత తనదని, ఇల్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని మంత్రి కోరారు. గోదావరి జలాలను ములుగులోని అన్ని ప్రాంతాలకు తరలించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మంత్రి గురువారం ములుగు మండలం లోని జీవంతరావుపల్లిలో గ్రామపంచాయతీ భవనాన్ని, హనుమాన్ టెంపుల్ ప్రహరీ గోడ, సెంట్రల్ లైటింగ్ తదితర అభివృద్ధి పనులను ప్రారంభించారు.

**ఈద్గా ప్లాట్ ఫాంను ప్రారంభించిన మంత్రి...**
ములుగు జిల్లా కేంద్రంలోని ముస్లిం మైనారిటీ కమిటీ వారికి నూతనంగా నిర్మించిన ఈద్గా ప్లాట్ ఫామ్ ను మంత్రి గురువారం ప్రారంభించారు. రాబోయే రోజుల్లో మైనారిటీ వారి కోసం ప్రభుత్వం మరింత అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు.

## బీఆర్ఎస్‌లో చేరిన పొన్నం హరీష్



**జనోదయ, మందమర్రి జనవరి 22:**
పట్టణానికి చెందిన మన యూత్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పొన్నం హరీష్ తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్లో కేటీఆర్ సమక్షంలో ఆయన పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పట్టణంలోని శ్రీపతినగర్‌కు చెందిన పొన్నం హరీష్, స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులుగా, యూత్ నాయకుడిగా, చెన్నూరు నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ ముఖ్య అనుచరుడిగా రాజకీయాల్లో చురుకుగా వ్యవహరిస్తున్నారు. గతంలో జనసేన పార్టీ మాజీ పార్లమెంట్ కమిటీ మెంబర్‌గా పనిచేసిన ఆయన అసెంబ్లీ ఎన్నికల ముందు డాక్టర్ రాజా రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాజా రమేష్‌కు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ దక్కకపోవడంతో ఆయనతో కలిసి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. అనంతరం అసెంబ్లీ ఎన్నికల ముందు రాజా రమేష్ బిఆర్ఎస్ పార్టీలో చేరగా బిఆర్ఎస్‌కు మద్దతు దారుడుగా రాజా రమేష్ ముఖ్య అనుచరుడిగా కొనసాగారు. ఎట్టకేలకు గురువారం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు బాల్క సుమన్, చెన్నూరు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ ఆధ్వర్యంలో తన అనుచరులతో కలిసి గులాబీ కండువా కప్పుకున్నారు. యూత్ లో మంచి క్రేజ్ ఉన్న యువ నాయకుడు హరీష్ చేరికతో పార్టీ బలోపేతం అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ సందర్భంగా యువ నాయకులు పొన్నం హరీష్ మాట్లాడుతూ రానున్న మున్సిపల్, ఎంపిటీసీ, జడ్పిటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పూర్తిస్థాయిలో కృషి చేస్తానని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నూరులో గులాబీ జెండా గుబాళించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

**జనోదయ, మందమర్రి జనవరి 22:**
విద్యార్థులు క్రీడల్లో రాణించి ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని మండలంలోని సర్పంచులు పెంచాల మధు, నెండుగురి పున్నం, సెగ్గం వెంకటేష్, సుంకరి దివ్యలు కోరారు. మండలంలోని పొన్నారంలో సీఎం కప్-2026 క్లస్టర్ స్థాయి క్రీడా పోటీలను గురువారం వారు ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే చదువుతోపాటు వారికి నచ్చిన క్రీడల్లో ప్రావీణ్యం సంపాదించాలన్నారు. క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు ఉందని విద్యార్థులు క్రీడల్లో రాణించి గ్రామానికి పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని కోరారు.



ఈ కార్యక్రమంలో పాఠ శాల హెచ్ఎం రాఫెల్ రెడ్డి, పీడీ శ్రీనివాస్, పిఈటీ రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం జిల్లా అధ్యక్షులు ఈద లింగయ్య పాల్గొన్నారు.

## సారంగపల్లిలో గ్రామీణ భాగస్వామ్య తులన

**జనోదయ, మందమర్రి జనవరి 22:**
మండలంలోని సారంగపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో పొలాస వ్యవసాయ కళాశాల విద్యార్థులు వ్యవసాయంలో గ్రామీణ భాగస్వామ్య తులన పై రైతులకు అవగాహన కల్పించారు. గురువారం గ్రామంలో ఏర్పాటుచేసిన గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ భాగసౌమ్య తులనని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చెన్నూరు వ్యవసాయ శాఖ ఏడీఏ బానోత్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బచ్చలి రాములు, మండల వ్యవసాయ అధికారి జి.కిరణ్మయి, విస్తరణ అధికారి ముత్యం తిరుపతి, కార్యదర్శి సవ్య, రైతులు ఫిరోజ్, బండి మహే



దర్, మహిపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, నయీమ్, ఫర్వేజ్ విద్యార్థులు సౌమిత్, అల్మాస్, సాయి, లీలాధర్, కారోబార్ మధులు పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు కలుగకూడదు

**జాతర పనులు రేపటి వరకు పూర్తి చేయాలి**

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**స్టేషన్ ఘన్పూర్ పరిధిలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర పనుల పరిశీలన**

**జనోదయ, స్టేషన్ ఘన్పూర్, జనవరి 22:**

స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ పరిధిలో జరిగే మినీ సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు, జాతర కమిటీ చైర్మన్లు, స్థానిక సర్పంచులు సమన్వయంతో పని చేసి జాతరలను విజయవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. జాతర ప్రాంతాలు చిల్పూర్ మండలంలోని కొండాపూర్- శ్రీపతిపల్లి, లింగంపల్లి, గార్లగడ్డ తండా- ఫతేపూర్, చిల్పూర్, స్టేషన్ ఘనపూర్ మండలంలోని జిట్టేగూడెం-తాటికొండ, ఇప్పగూడెంలలో జరిగే ఏర్పాట్లను ఎమ్మెల్యే సంబంధిత శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... జాతర ప్రాంతాల లోఅభివృద్ధి పనులన్నింటిని 24వ తేదీ నాటికి పూర్తి చేయాలని 25వ తేదీన పనులను ప్రారంబోత్సవం చేసుకోవాలని తెలిపారు.

**ఈనెల 24 వరకు పూర్తి చేసి 25న ప్రారంభించుకోవాలి...**

నియోజకవర్గ పరిధిలోని 7 మినీ సమ్మక్క సారలమ్మ జాతరలలో వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం 54 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. అలాగే 9లక్షల ఎంపీ నిధులతో 6 జాతరలలో హైమాస్ లైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఫార్మేషన్ రోడ్లు, విద్యుత్ వంటి పనులకు మరో 26లక్షలు మంజూరు చేసినట్లు మొత్తం 89లక్షల 50



వెలతో జాతరలలో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు అన్ని రకాల వసతులు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. జాతర స్పెషల్ ఆఫీసర్లు జాతర జరిగే నాలుగు రోజులు అందుబాటులో ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించాలని సూచించారు. జాతరలలో పారిశుధ్య నిర్వహణ పక్కాగా చేపట్టాలని, జాతర జరిగే ప్రాంతంలోని చుట్టు పక్కల గ్రామాల నుండి పారిశుధ్య సిబ్బందిని నియమించుకోవాలని తెలిపారు. అలాగే పోలీస్ అధికారులు పటిష్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని అన్నారు. అందరూ సమన్వయంతో పని చేసి జాతరలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.

## అభివృద్ధి పనులను మూడు నెలల లోపు ప్రారంభించాలి

**ఎంపీ కడియం కావ్య**

**జనోదయ : హన్మకొండ**

పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో చేపట్టే అభివృద్ధి పనుల కోసం ఎంపీ నిధుల నుండి మొత్తం రూ. 8 కోట్ల 30 లక్షలు మంజూరు చేశామని, ఈ నిధులకు అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ ఇచ్చిన తేదీ నుంచి మూ డు నెలల లోపు పనులు ప్రారంభిం చాలని, లేనిపక్షంలో పనులు రద్దు చేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అధికారులను ఆదేశించారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిపై గురువారం హను మకొండ కలెక్టరేట్‌లోని ఎంపీ ఛాంబర్‌లో చీఫ్ ప్లానింగ్ అధికా రులతో ఎంపీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీ నిధుల ద్వా రా చేపట్టే ప్రతి అభివృద్ధి పనికి సంబంధించిన పురోగతి వివరాలు తప్పనిసరిగా పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని, ప్రజలకు పూర్తి సమాచారం అందుబా



టులో ఉండేలా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. పనుల అమలులో ఎలాంటి టెక్నికల్ సమస్యలు తలెత్తినా వెం టనే తన దృష్టికి తీసుకు రావాలని అధికారులకు తెలిపారు. నియోజక వర్గంలోని మౌలిక వసతుల అభివృ ద్ధి, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సర ఫరా, ఆరోగ్యం, విద్య వంటి రంగాలతో పాటు ప్రజలకు ప్రత్యక్షంగా మేలు చేసే కార్యక్రమాలను వేగ వంతంగా పూర్తి చేయాలని ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా నిర్దేశిత కాల పరిమితిలోనే పనులు పూర్తయ్యేలా కఠినంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశా రు. ఈ సమావేశంలో అధికారులు ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు, పెండింగ్ ప్రాజె క్టుల స్థితి, భవిష్యత్తులో అమలు చేయనున్న ప్రణాళికలను ఎంపీకి వివరించారు. ప్రజా ప్రయోజనమే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వ యంతో పనిచేయాలని ఎంపీ డాక్ట ర్ కడియం కావ్య అధికారులకు సూచించారు.

## కళాకారులను అభినందించిన ఏరియా జీఎం



**జనోదయ, మందమర్రి జనవరి 22:**

మహారాష్ట్రలోని నాగపూర్‌లో డబ్ల్యూసీఎల్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన కోల్‌ఇండియా పోటీల్లో ప్రతిభ కనబరిచిన కళాకారులను సింగరేణి ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ అభినందించారు. గురువారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పతకాలు సాధించిన కళాకారులను ప్రత్యేకంగా అభినందించారు. సాంస్కృ తిక పోటీల్లో 10 జట్లు పాల్గొనగా, సింగరేణి తరపున మందమర్రి ఏరియా నీలాల శ్రీనివాస్ సాంస్కృతిక విభాగం సభ్యులు జానపద నృత్యంలో సత్తా చాటి గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం రాధాకృష్ణ మాట్లాడుతూ కళాకారులు ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ భవిష్యత్తులో జరిగే పోటీలలో పాల్గొని సింగరేణి సత్తా చాటాలని, మరెన్నో పతకాలు సాధించి సింగరేణికి కోల్ ఇండియా లెవెల్ లో మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టు జీఎం జీఎల్ ప్రసాద్, ఎఐటియుసి రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, డిజిఎం పర్సనల్ అశోక్, ఎస్కె గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, టీం మేనేజర్ కార్తిక్, శాంతిఖని గని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హ, జీఎం స్థాయి స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సివి రమణ. కళాకారులు నీలాల శ్రీనివాస్, కెఆర్ సంపత్, యు సాగర్, ఎం విజయ్, ఎల్ వినయ్, ఏలూరు శ్రీనివాస్, కె వెంకటస్వామి, పీ స్వామి, ఎస్ అనిల్ కుమార్‌లు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పకడ్బందీగా చేపట్టాలి

**ఎంపీడీవో రాజేశ్వర్**

**జనోదయ, మందమర్రి జనవరి 22:**

మండలం లోని వివిధ గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులను పకడ్బందీగా చేపట్టి ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ రాజేశ్వర్ కోరారు. మండలంలోని బొక్కలగుట్ట, అందుగుల పేట గ్రామ పంచాయతీలలో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులు, నర్సరీలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్దిదారులు ఇందిరమ్మ ఇళ్లను త్వరిత గతిన పూర్తి చేసి ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ పథ కాన్ని సద్వినియోగం చేసుకో వాలన్నారు. వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని నర్సరీలలో మొక్కలను సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో గ్రామ కార్యదర్శి వీరేందర్, పాల్గొన్నారు.





# చలో మేడారం

- మరో ఐదు రోజుల్లో మేడారం మహా జాతర
- ఈనెల 28 నుండి 31 వరకు జాతర
- 3 కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా
- కనీ, వినీ ఎరగని రీతిలో సకల సౌకర్యాలు, ఏర్పాట్లు
- రూ.102 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి
- 1418 ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ సదుపాయం
- దేదీప్యమానంగా విద్యుత్తు వెలుగులు
- అధునాతన తల్లుల గద్దెలు, ఆలయ ప్రాంగణం



**ప్రతీ రెండేళ్లకు ఒకసారి జరిగే మేడారం సమ్మక్క సారలమ్మ గిరిజన జాతర ప్రారం భానికి మరో 5 రోజులు మాత్రమే ఉండడంతో ఇప్పటికే మేడారానికి ప్రతీ రోజూ లక్షలాది మంది భక్తులు ముం దస్తు మొక్కులకై తరలి వస్తున్నారు. కేవలం జాతర జరిగే జనవరి 28 వతేదీ నుండి 31 తేదీ మధ్యలోనే దాదాపు కోటిన్నరకు పైగా భక్తులు హాజరవు తారని అంచనా వేసినందున, మేడారానికి వచ్చే ప్రధాన రహదారులు, జాతీయ రహదా రులు, రోడ్లు, భవనాల శాఖ నిర్వహణలో ఉండే రహదారులతో పాటు పంచాయతీ రాజ్ శాఖ ద్వారా నిర్వహించే రహదారు లన్నింటిని పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసింది.**





**జనోదయ, మేడారం, జనవరి 22:** ప్రతీ రెండేళ్లకు ఒకసారి జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ గిరిజన జాతర ప్రారంభానికి మరో 5 రోజులు మాత్రమే ఉండడంతో ఇప్పటికే మేడారానికి ప్రతీ రోజూ లక్షలాది మంది భక్తులు ముందస్తు మొక్కులకై తరలి వస్తున్నారు. కేవలం జాతర జరిగే జనవరి 28 వతేదీ నుండి 31 తేదీ మధ్యలోనే దాదాపు కోటిన్నరకు పైగా భక్తులు హాజరవుతారని అంచనా వేసినందున, మేడారానికి వచ్చే ప్రధాన రహదారులు, జాతీయ రహదారులు, రోడ్లు, భవనాల శాఖ నిర్వహణలో ఉండే రహదారులతో పాటు పంచాయతీ రాజ్ శాఖ ద్వారా నిర్వహించే రహదారులన్నింటిని పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసింది. వివిధ శాఖల క్రింద మేడారానికి దారితీసే 39 ప్రధాన రహదారులు ఉన్నాయి. ఇవే కాకుండా, మరో 10 రోడ్లను, మూడు కల్వర్టులను కొత్తగా నిర్మించారు. జాతీయ రహదారులకు చెందిన 8 రహదారుల పటిష్టత, మరమ్మతు, నూతన బ్రిడ్జిల నిర్మాణాన్ని రూ. 360 లక్షలతో చేపట్టి పూర్తి చేశారు. వీటిలో, ప్రధానంగా, కటాక్షపూర్, మల్లంపల్లిలవద్ద నూతన బ్రిడ్జిల నిర్మాణం పూర్తి చేశారు. రోడ్లు, భవనాల శాఖ ద్వారా దాదాపు రూ. 102 కోట్ల వ్యయంతో రహదారుల నిర్మాణం, పటిష్ట, ఇతర సివిల్ పనులు రికార్డు సమయంలో పూర్తిచేశారు. ఈ శాఖ క్రింద ఉన్న పస్రా నుండి భూపాలపల్లి వరకు 33 కిలోమీటర్లు, తాడ్వాయి నుండి నార్లాపూర్ వరకు 20 కిలోమీటర్లు, చిన్నబోయినపల్లి నుండి ఊరట్టం వరకు 23 కి.మీ. రహదారుల పటిష్టత, రీకార్పెటింగ్ చేపట్టారు.

### పెద్ద ఎత్తున బారికేడింగ్ ఏర్పాటు...


చిలకల గుట్ట సమ్మక్క మార్గం నుండి గద్దెల వరకు, సమ్మక్క టెంపుల్ వద్ద, పోలీస్ క్యాంపుల వద్ద బారికేడింగ్ ఏర్పాట్లు చేశారు. పోలీస్ క్యాంపు వద్ద హెలీపాడ్స్ నిర్మాణం, మరమ్మతులు చేపట్టడం జరిగింది. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా రూ. 52 .21 కోట్ల వ్యయంతో 84 పనులు చేపట్టడం జరిగింది. ఇదేకాకుండా, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా రూ. 8.08 కోట్ల వ్యయంతో 3 కొత్త భవనాల నిర్మాణం, 29 ప్రస్తుత భవనాల మరమతులు, 5 కొత్త రోడ్ల నిర్మాణం తదితర పనులను చేపట్టి పూర్తి చేశారు.

### 1418 ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ సదుపాయం...

మేడారం జాతరకు ఆర్టీసీ బస్సులతో పాటు భారీ సంఖ్యలో ప్రయివేటు వాహనాలలో భక్తులు వస్తారు. లక్షల సంఖ్యలో వచ్చే ఈ వాహనాల పార్కింగ్‌కు ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. ప్రధానంగా. 43 ప్రాంతాల్లో 1418 ఎకరాల విస్తీ ర్ణంలో పార్కింగ్ సదుపాయాలను కల్పించారు. వీటిలో, అటవీ శాఖకు చెందిన 15 ప్రాంతాలలో 235 ఎకరాల్లో, ట్రైబల్ వెల్ఫేర్, పట్టా భూములకు చెందిన 24 ప్రాంతాల్లో 1164 ఎకరాల్లో, ప్రభుత్వ భూములకు చెందిన 3 ప్రాంతాల్లో 19 ఎకరాల్లో పార్కింగ్ సదుపాయంతో పాటు ఇక్కడ ఉండే భక్తులు, డ్రైవర్లకు తాగునీటి సౌకర్యం, టాయిలెట్ తదితర సౌకర్యాలను కల్పించారు.

### జాతరలో విద్యుత్తు వెలుగులు...

విద్యుత్ సరఫరా విషయంలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడటానికి టీజీ ఎంపీ డీసీ ఎల్ విస్తృత చర్యలు చేపట్టింది. జాతర ప్రాంతంలో 911 విద్యుత్ స్తంభాలు, 196 ట్రాన్స్ఫార్మర్లు 65.7.5



కిలోమీటర్ల విద్యుత్తు లైనులను ఏర్పాటు చేశారు. దీని ద్వారా మేడారం జాతర మొత్తం వెలు గులతో నిండిపోయి భక్తులకు కనువిందు చేయనున్నది.

# నేడు బెల్లంపల్లిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

జనోదయ, బెల్లంపల్లి, జనవరి 22:

బెల్లంపల్లి పట్టణంలో యుఐడిఎఫ్, డి ఎం ఎఫ్ టి నిధులతో శుక్రవారం పాలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ లాంఛనంగా శంకుస్థాపన చేయనున్నారు. పట్టణంలోని 9,24, 25,26, 27 మున్సిపల్ వార్డులకు సంబంధించి రగతంబాల బస్తి దామెర బుంద్యాలు విగ్రహం వద్ద రూ కోటి 25 లక్షల నిధులతో రోడ్డు, డ్రైనేజీ పనులకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే వినోద్ పాల్గొంటారు. మధ్యాహ్నం 3 గంటలకు రూ 2 కోట్ల నిధులతో చేపట్ట నున్న బెల్లంపల్లి పట్టణంలోని రామ్ నగర్ బ్రిడ్జి నిర్మాణ పనుల కు శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం 3.15 గంటలకు బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద రూ 10 కోట్ల 70 లక్షల నిధులతో కాంటా చౌరస్తా నుండి బస్టాండ్ వరకు రోడ్డు వెడల్పు పనులకు శంకుస్థాపన చేస్తారు. మెయిన్ బజార్ ప్రాంతం నుండి కొత్త బస్టాండ్ వరకు స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తారు. వెజ్, నాన్ వెజ్ మార్కెట్ చుట్టూ పార్కింగ్ ఏరియా ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 3.30 గంటలకు పట్టణంలోని 5,6,7,8 వార్డుల పరిధిలో ఇంక్లైన్ కాలనీ వెల్ఫేర్ సెంటర్ వద్ద రూ 55 లక్షలతో రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం 4 గంటలకు బెల్లంపల్లి పట్టణంలోని 65 డివి ఏరియాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే వినోద్ పాల్గొంటారు.



## స్కూల్ లెవెల్ క్రికెట్ పోటీలు ప్రారంభం



జనోదయ, మందమర్రి జనవరి 22

నజీర్ సౌండ్స్ అండ్ లైట్స్ ఆధ్వర్యంలో, అంజనిపుత్ర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో నిర్వహించిన పాఠశాల స్థాయి క్రికెట్ పోటీలను మండల తహసీల్దార్ సతీష్ కుమార్ శర్మ ప్రారంభించారు. గురువారం సింగరేణి పాఠశాల మైదానంలో పోటీలను ప్రారంభించి మాట్లాడారు . విద్యార్థులు చదువుతోపాటు క్రీడాలో రాణించాలని క్రీడల ద్వారా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ పోటీల్లో పట్టణానికి చెందిన తొమ్మిది పాఠశాలలు పాల్గొన్నాయి. ఫైనల్ మ్యాచ్లో సింగరేణి హై స్కూల్, హైదరాబాద్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ తలపడగా సింగరేణి హై స్కూల్ జట్టు విజయం సాధించింది. రన్నర్ గా కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ నిలిచింది. విజేతలకు తహసీల్దార్ సతీష్ కుమార్ శర్మ, బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ రామ్ వేణు, పోటీల నిర్వాహకులు సమీర్, గుల్షన్, చంటి, శీను, ప్రసాద్, ఖలీల్, హబీబ్, నజీర్ సౌండ్స్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

## పద్మశాలి ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



జనోదయ, గోదావరిఖని, జనవరి 22:

రామగుండం మున్సిపల్ కార్యాలయంలో గురువారం పెద్దపల్లి జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కొలిపాక సారయ్య అధ్యక్షతన అడిషనల్ కలెక్టరు (స్థానిక సంస్థలు) జల్ల అరుణశ్రీ, పెద్దపల్లి ఆర్డిఓ, రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు బొద్దుల గంగయ్య చేతుల మీదుగా తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం క్యాలెండర్-2026ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అరుణశ్రీ మాట్లాడుతూ ....ఉద్యోగులు ఐక్యతగా ఉండి సేవాభావంతో పనిచేయాలని అన్నారు. సమాజసేవలో పద్మశాలి ఉద్యోగులు ముందుండాలి, ఒకరికొకరు పరస్పరం సహకరించుకుని, అవసరాలకు సహాయం చేస్తూ, పేదలకు అండగా ఉండే కార్యక్రమాలు చేస్తూ అందరిమన్నలను పొందాలని పిలుపునిచ్చారు. మొదట అరుణశ్రీ కలిసిన సంఘ సభ్యులు సంఘ కార్యక్రమాల గురించి వివరించారు. తదుపరి మార్కండేయుని ఫోటోకు పూలమాల వేసి, టిపియుయస్ క్యాలెండరును ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమములో జిల్లా ప్రధాన కార్యదర్శి పరికి పండ్ల కోటేశం, కోశాధికారి కొలిపాక నగేష్, ఉపాధ్యక్షులు తాటికొండ శంకర్, తాటికొండ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులు వేముల సతీష్ కుమార్, అనుమాండ్ల రాజశేఖర్, ధర్మపురి శ్రీవాణి, ఆర్గనైజింగ్ సెక్రటరీలు బండి సంతోష్ భార్గవ్, ప్రచార కార్యదర్శి పెండెం సత్యనారాయణలతో పాటు ప్రాథమిక సభ్యులు చింతకింది శ్రీనివాస్, దొంతుల సురేష్, డాక్టర్ ఒల్లాల రామకృష్ణ, కోడూరి రమేష్, దుస్స రవీందర్, గుడిమల్ల సత్యనారాయణ, తదీతరులు పాల్గొన్నారు.

## 'నా భారత్ - నా ఓటు'

### కలెక్టర్ కుమార్ దీపక్



జనోదయ:మంచిర్యాల్: ఈ నెల 25వ తేదీన 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో ఓటరు దినోత్సవ వేడుకలను అన్ని శాఖల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవంలో "నా భారత్ - నా ఓటు" అనే నినాదంతో అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వివిధ రకాల కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 25వ తేదీన ఉదయం 11 గంటలకు సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఓటరు దినోత్సవ వేడుకలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, అధికారులు, యువత, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

### రత్నం లక్ష్మికి బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ

# చైర్మన్ పదవి కట్టబెట్టడం అప్రజాస్వామికం

**ఎమ్మెల్యే వినోద్ స్పష్టత ఇవ్వాలని దుర్గం గోపాల్ ఆవేదన**

జనోదయ, బెల్లంపల్లి, జనవరి 22:

బెల్లంపల్లి నియోజకవర్గంలోని కాసిపేట మండలానికి చెందిన రత్నం లక్ష్మికి బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కట్టబెట్టడం పూర్తిగా ప్రజాస్వామికమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుర్గం గోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ గతంలో చేపట్టిన అనేక ఉద్యమాలలో తాను పాల్గొన్నానని, లాఠీ దెబ్బలు కూడా తిన్నానని, తనను ఎమ్మెల్యే గడ్డం వినోద్ విస్మరించారని ఆరోపించారు. కాసిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రత్నం ప్రదీప్ తల్లి రత్నం లక్ష్మికి ఈ పదవి ఎలా కట్టబెట్టారో ఎమ్మెల్యే వినోద్ స్పష్టత ఇవ్వాలన్నారు. ఇక జిల్లాలో మిగిలిపోయిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి కూడా రత్నం ప్రదీప్ తండ్రికి కట్టబెటాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినోద్ కు పరోక్షంగా సూచించారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు రూ 25 లక్షలు చెల్లించి ఈ పదవిని కొనుగోలు చేసి కాంగ్రెస్ నాయకుడు రత్నం ప్రదీప్ తన తల్లికి కట్టబెట్టాడని ఆరోపించారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఎప్పటి నుండో ఆశిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిలుముల శంకర్, ముడిమడుగుల మహేందర్, మాజీ ఎంపిటీసీ దుర్గం లక్ష్మి, మాజీ సర్పంచ్ జామ్మిడి బానయ్య, పోచంపల్లి హరీష్, జమ్మికుంట విజయ్ కుమార్ లు ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు ఎందుకు కనబడలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం , ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఈ విషయంలో పునరాలోచించాలని, రత్నం లక్ష్మికి ఇచ్చిన పదవిని వెంటనే తొలగించి, పార్టీ కోసం పనిచేసిన సీనియర్లలో ఒకరికి కట్టబెట్టాలని డిమాండ్ చేశారు. కొంతమంది నాయకుల మాటలు నమ్మి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పార్టీ కోసం కష్టపడ్డ సీనియర్లను నిర్లక్ష్యం చేస్తే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బెల్లంపల్లి నియోజకవర్గంలో మళ్లీ 30 ఏళ్ల వెనక్కి పోతుందని దుర్గం గోపాల్ సూచించారు. కాసిపేట మండలంలో రూ 10 కోట్ల డిఎంఎఫ్టీ నిధులతో చేపడుతున్న పనుల్లో పార్టీ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ ఐదు నుండి 10 శాతం పర్సంటేజీలు పొందుతూ ఆర్థికంగా బలపడ్డాడని దుర్గం గోపాల్ ఆరోపించారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ బెల్లంపల్లి నియోజకవర్గంలో దళితులను మూడు వర్గాలుగా డబ్బున్న నాయకులు, డబ్బు లేని నాయకులు, సంపన్నులు గా విభజించారని పేర్కొన్నారు. ఎలాంటి పని చేయని నాయకులు రత్నం ప్రదీప్ కు విలాసవంతమైన కారు, లక్షల రూపాయలు ఎక్కడి నుండి వచ్చాయని దుర్గం గోపాల్ ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే గడ్డం వినోద్ రత్నం ప్రదీప్కు రూ 3 కోట్లు ఖర్చు చేసేందుకు ఇస్తే రూ 1.50 కోట్లు ఖర్చు చేశారని మిగతా రూ 1.50 కోట్లు 22 మంది సర్పంచులకు పంచాల్సి ఉన్నప్పటికీ పంచలేదని ఆరోపించారు. ప్రేమ్ సాగర్ రావు వర్గానికి చెందిన 10 మంది, ఇద్దరు బిఆర్ఎస్ పార్టీ, ఒకరు స్వతంత్రంగా, 9 మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన తమ సొంత ఇమేజ్ తో గెలుపొందారని దుర్గం గోపాల్ స్పష్టం చేశారు. రత్నం ప్రదీప్ నివసించే కాసిపేట గ్రామపంచాయతీలో కూడా భూక్య నీల స్వతంత్రంగా డబ్బులు ఖర్చు పెట్టి గెలుపొందిందని ఆరోపించారు. 12 వార్డుల్లో కేవలం నాలుగురు వార్డు సభ్యులను మాత్రమే రత్నం ప్రదీప్ గెలిపించుకున్నారని ఆరోపించారు. రత్నం ప్రదీప్ కు ఎంత రాజకీయ అనుభవం ఉందని ఆయన తల్లికి బెల్లంపెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇచ్చారో తెలపాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ను డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పిన్నింటి రఘునాథరెడ్డికి ఫిర్యాదు చేసేందుకు ఫోన్ చేస్తే ఆయన అందుబాటులోకి రావడం లేదని తెలిపారు. మంత్రి తో ఉంటే ఎవరి ఫోన్కు స్పందించను అంటూ తనకు వాట్సప్ మెసేజ్ పెట్టారని దుర్గం గోపాల్ తెలిపారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జిల్లా మంత్రికి ఫిర్యాదు చేస్తానని దుర్గం గోపాల్ చెప్పారు.



# విచారణకు రండి

## కేటీఆర్‌కు సిట్ పిలుపు

- నిన్న హరీశ్,నేడు కేటీఆర్..రేపు కేసీఆర్?
- ఫోన్ ట్యాపింగ్ కేసులో రేవంత్ దూకుడు

**కేటీఆర్‌కు సిట్ నోటీసులు..ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ**

**నేటి ఉదయం 11 గంటలకు రావాలని సిట్ నోటీసు**

**మీ పాత్రపై దర్యాప్తు జరపాల్సి ఉందని వెల్లడి**

**హాజరుకాకపోతే చట్టప్రకారం చర్యలని స్పష్టం**



**కేసీఆర్‌తో కేటీఆర్ భేటీ!**

**విచారణకు హాజరుకానున్న కేటీఆర్**

ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)కు సిట్ నోటీసు జారీ చేసింది. నేటి (శుక్రవారం) ఉదయం 11 గంటలకు దర్యాప్తు అధికారి అయిన జూబ్లీ హిల్స్ ఏసీపీ వెంకటగిరి ముందు హాజరు కావాలని అందులో పేర్కొన్నారు.

**విచారణకు హాజరుకానున్న కేటీఆర్**

నేటి ఉదయం 9గంటలకు తెలంగాణ భవన్‌కు చేరుకోనున్నారు. అక్కడ పార్టీ శ్రేణులు, ముఖ్యనే తలతో ఆయన సమావేశమై.. ఆ తర్వాత నేరుగా విచారణకు వెళ్లనున్నారు.

**హైదరాబాద్ జనవరి 22 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)కు సిట్ నోటీసు జారీ చేసింది. నేటి (శుక్రవారం) ఉదయం 11 గంటలకు దర్యాప్తు అధికారి అయిన జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి ముందు హాజరు కావాలని అందులో పేర్కొన్నారు. నందినగర్‌లోని కేటీఆర్ ఇంటికి వెళ్లిన సిట్ బృందం నోటీసు కాపీని ఆయన వ్యక్తిగత సిబ్బందికి అప్పగించింది. పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో 2024లో నమోదైన క్రైం నంబర్ 243 కేసులో సెక్షన్ 166, 409, 427, 201, 120(బి) రెడ్‌విత్ 34 ఐపీసీ, సెక్షన్ 3 ఆఫ్ పీడీపీపీ యాక్ట్, ఐటీ యాక్ట్‌లోని సెక్షన్ 65, 66, 66 (ఎఫ్)(1)(బి)(2)70 ప్రకారం దర్యాప్తు జరిగిందని, ఇందులో వెల్లడైన అంశాల ప్రకారం మీ పాత్రకు సంబంధించి విచారణ జరపాల్సి ఉందని అందులో పేర్కొన్నారు. విచారణకు హాజరు కావాలంటూ సీఆర్‌పీసీ సెక్షన 160 ప్రకారం ఈ నోటీసు జారీ చేశారు. నోటీసు అందుకున్న తర్వాత ఒకవేళ విచారణకు హాజరు కాకపోతే చట్ట ప్రకారం చర్యలుంటాయని స్పష్టంగా పేర్కొన్నారు.

**కేసీఆర్‌తో కేటీఆర్ భేటీ!**

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో విచారణకు రావాల్సిందిగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నోటీసు జారీచేసిన నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌తో ఆయన భేటీ అయినట్లు తెలిసింది. గురువారం సాయంత్రం సిరిసిల్ల నుంచి బయలుదేరిన కేటీఆర్ నేరుగా ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. సిట్ నోటీసులో పేర్కొన్న అంశాలు, విచారణ సమయంలో సిట్ అధికారులు అడిగే ప్రశ్నలు, వాటికి ఏం సమాధానాలు చెప్పాలన్న దానిపై కేసీఆర్, కేటీఆర్ మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. ఇటీవల విచారణకు హాజరైన హరీశ్‌రావును ఏమేం ప్రశ్నించారు? తాజాగా తనను ఏం అడగనున్నారు? అన్న దానిపై కేసీఆర్‌తోపాటు, న్యాయ నిపుణలతో కూడా కేటీఆర్ సమాలోచనలు చేసినట్లు తెలుస్తోంది.

**విచారణకు హాజరుకానున్న కేటీఆర్**

నేటి ఉదయం 9గంటలకు తెలంగాణ భవన్‌కు చేరుకోనున్నారు. అక్కడ పార్టీ శ్రేణులు, ముఖ్యనేతలతో ఆయన సమావేశమై.. ఆ తర్వాత నేరుగా విచారణకు వెళ్లనున్నారు. ఇందుకుగాను అన్ని జిల్లాలకు చెందిన పార్టీ ముఖ్య నేతలు, కేటీఆర్ అభిమానులు, కార్యకర్తలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాజీ ప్రజా ప్రతినిధులు తెలంగాణ భవన్‌కు రావాలని నేతలు పిలుపునిచ్చారు.

## మీడియాకు పోలీసుల బ్రీఫింగ్‌పై నియంత్రణ అవసరం

**దీనిపై నిర్దిష్ట విధానాలు రూపొందించాలి**

**అన్ని రాష్ట్రాలకు సుప్రీం కోర్టు ఆదేశం**



**న్యూఢిల్లీ, జనవరి 22:** క్రిమినల్ కేసులకు సంబంధించి పోలీసు అధికారులు మీడియాకు సమాచారం తెలియజేసే అంశంలో నిర్దిష్ట విధానాలు రూపొందించి నోటిఫై చేయాలని సుప్రీంకోర్టు అన్ని రాష్ట్రాలనూ ఆదేశించింది. గోప్యతను కాపాడి.. మీడియా ట్రయల్స్‌ను నివారించేందుకు 3 నెలల్లో ఈ పాలసీలను రూపొందించాలని జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం తాజాగా స్పష్టంచేసింది. దర్యాప్తు సమయాల్లో పోలీసులు మీడియా సమావేశాల్లో సమాచారమివ్వడాన్ని నియంత్రించే విషయంలో చిత్తశుద్ధి లోపించిందంటూ అసంతృప్తి వ్యక్తంచేసింది. రాష్ట్రాలు తమ పాలసీలు తయారుచేసుకునేటప్పుడు ఈ వ్యవహారంలో కోర్టుకు సహాయకారి (అమికస్ క్యూరీ)గా ఉన్న సీనియర్ న్యాయవాది గోపాల్ శంకర్‌నారాయణన్ రూపొందించిన 'పోలీసు మాన్యువల్ ఆన్ మీడియా బ్రీఫింగ్'ను పరిశీలనలోకి తీసుకోవాలని సూచించింది. పోలీసు ఎన్?కౌంటర్లు, పోలీసు అధికారుల మీడియా సమావేశాలకు సంబంధించి నిర్దిష్ట విధానాలు లేవంటూ పౌర హక్కుల సంఘం (పీయూసీఎల్) 1999లో దాఖలుచేసిన పిల్‌పై ధర్మాసనం ఈ నెల 15న జారీచేసిన ఉత్తర్వులు బుధవారం విడుదలయ్యాయి. వీటి ప్రతి అందుకున్న 3 నెలల్లోగా పాలసీ రూపొందించాలని నిర్దేశించింది.

## సింగరేణిపై నేడు చెప్తా

**పూర్తి సమాచారం ప్రజల ముందు పెడ్తా**

**సంస్థ ఆస్తి వీసమెత్తు కూడా పోనివ్వను**

**కొద్దిమంది కట్టుకథలు అల్లి రాశారు: భట్టి**

**మంచిర్యాల, జనవరి 22 :** సింగరేణి ఆస్తి వీసమెత్తు కూడా బయటికి పోనివ్వను.. ఎవరైనా గద్దల్లా వాలుతా అంటే వాలనివ్వను..' అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో గురువారం పర్యటించిన అయన.. కొన్ని మీడియా చానల్లతో మాట్లాడారు. సింగరేణికి సంబంధించిన అంశంపై ఇప్పటికే తాను స్పష్టత ఇచ్చానని చెప్పారు. 'సింగరేణి ప్రజల ఆస్తి.. దానిని ప్రజలకే ఉంచుతాం. నేను సింగరేణి బొగ్గు బాయిల్లోకి నడుచుకుంటూ వెళ్లిన వ్యక్తిని.సింగరేణి ఆస్తిని వీసమెత్తు కూడా బయటికి పోనివ్వను. ఎవరైనా గద్దల్లా వాలుతా అంటే కూడా వాలనివ్వను' అని వ్యాఖ్యానించారు. నైని బొగ్గు బ్లాక్‌కు సంబంధించి అసలు ఇంతవరకు ఎవరూ టెండర్లు వేయలేదని, ఇంకా ఆ ప్రక్రియే మొదలు కాలేదని చెప్పారు. అయినప్పటికీ, కొందరు ఊహించుకొని కట్టుకథలు రాశారని పేర్కొన్నారు. ఈ విషయంలో ఏ మాత్రం బెనిఫిట్ ఆఎ డౌట్ ఉండకూడదని, అంతా పారదర్శకంగా చేయాలని, ఇప్పటివరకు జరిగిన ప్రక్రియను రద్దు చేయాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. కొద్దిమంది కావాలనే కట్టుకథలు అల్లి రాస్తున్నారని, సింగరేణికి సంబంధించిన సమగ్ర సమాచారం శుక్రవారం ప్రజల ముందు పెడతానని వెల్లడించారు. తాను ఈ ప్రాంతంలో నడిచిన వ్యక్తినని, ఒక ఇంచు సింగరేణి భూమిని కానీ, ఒక బొగ్గు పెళ్లను గానీ సంస్థ నుంచి దూరం పోనివ్వనని చెప్పారు.